# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 18 అక్టోబర్ 2023 | SIDDIPET | పేజీలు : 12
WEDNESDAY, OCTOBER 18, 2023 | | PAGES


## ఏమిచ్చినా.. మీ రుణం తీర్చుకోలేనిది...

**తనను ఇంతవాడిని చేసిన** సిద్దిపేట ప్రజల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేనిదని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన 'ప్రగతి ప్రజా ఆశీర్వాద సభ'లో లక్షలాది మంది ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా, యావత్ దేశమే ఆశ్చర్యపడే విధంగా అనేక రంగాల్లో అగ్రగామిగా నిలిపి ముందుకు తీసుకెళ్తున్నానంటే ఈ రక్తం, మాంసం, బుద్ధి, బలం అన్నీ ఇక్కడి గడ్డవేనని అన్నారు. నన్ను ఇంతవాడిని చేసిన నా మాతృభూమికి, నా కన్నతల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, నన్ను ప్రతి సందర్భంలో విజేతగా నిలబెట్టిన ఈ గడ్డకు ఏమిచ్చినా తక్కువే అని సీఎం ప్రణమిల్లారు.



- సాకి పెద్ద చేసింది, రాజకీయ జన్మనిచ్చింది సిద్దిపేట గడ్డనే..
- సిద్దిపేట పేరు వినిపిస్తేనే నా మనసు పులకరిస్తుంది..
- నా మాతృభూమికి, నా కన్నతల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..
- విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిది..
- నేను తిరగని గ్రామం.. పాదయాత్ర చేయని ఊరు లేదు
- ఒక్కో గ్రామంలో వంద, రెండొందల మందిని పేరుపెట్టి పిలిచేంత అనుబంధం ఉంది..
- ఢిల్లీకి పోయే ముందు సిద్దిపేటకు ఆరడుగుల బుల్లెట్ హరీశ్‌ను అప్పగించిన..
- గత మెజార్టీని తిరగరాసేలా హరీశ్‌ను గెలిపించాలి
- సిద్దిపేటకు అన్నీ చేసుకున్నాం... ఒక్క గాలిమోటర్ తక్కువైంది..
- సిద్దిపేట ప్రగతి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- సిద్దిపేటతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ముఖ్యమంత్రి



కలలు సాకారం చేసిన కేసీఆర్‌కు కృతజ్ఞత సభలా ఉంది..

**మిషన్ భగీరథతో పాటు అనేక** పథకాలకు సిద్దిపేటలో చేసిన పనులే స్ఫూర్తిని ఇచ్చాయని సీఎం కేసీఆర్ అన్నారు. చింతమడకలో చిన్ననాట తనతల్లికి ఆరోగ్యం బాగా లేకుంటే ముదిరాజ్ తల్లి తనకు చనుబాలు ఇచ్చి సాకిన విషయాన్ని గుర్తుచేశారు. అంతటి సంబంధం ఈ గడ్డతో ఉందని పేర్కొన్నారు. ఎక్కడ ఎన్నికల్లో నిలబడినా.. కోనాయపల్లి వేంకటేశ్వరస్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టే వెళ్తానని మీ అందరికీ తెలుసన్నారు. అంతటి పెనువేసుకున్న బంధం మనది అని, ఆరడుగుల బుల్లెట్ హరీశ్‌ను మీకిచ్చానని, హరీశ్ స్థానంలో తానున్నా సిద్దిపేటను ఇంతలా అభివృద్ధి చేసేవాన్ని కానేమో? అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సిద్దిపేటకు ఒక్క గాలిమోటరు తప్పా అన్నీ చేసుకున్నామన్నారు. గత మెజార్టీని తిరగరాసేలా హరీశ్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రజలకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

*– సిద్దిపేట ప్రతినిధి/ సిద్దిపేట/సిద్దిపేట అర్బన్/ సిద్దిపేట రూరల్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ)*



### చివరి శ్వాస వరకు మీకు సేవచేస్తా..

- కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లా కోనసీమను తలపిస్తున్నది..
- నాడు కైకిలి దొరకలేదు.... నేడు కైకిలోల్లు దొరుకుతలేరు..
- భూముల ధరలు పెరిగినవి.. రైతులకు పరపతి పెరిగింది
- సీఎం సహకారంతో కలలన్నీ సాకారం
- పురిటిగడ్డ రుణం తీర్చుకున్న సీఎం కేసీఆర్
- కాంగ్రెసోళ్లకు 11సార్లు చాన్స్ ఇచ్చినా చేసిందేమీ లేదు..
- సిద్దిపేట ప్రగతి ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్‌రావు

# గర్జించిన గులాబీగడ్డ

## తన బిడ్డ రాకతో పులకించిన సిద్దిపేట గడ్డ

లోపలి పేజీల్లో..



జజ్జనకర జనం.. **గులాబీ ప్రభంజనం**

- సిద్దిపేటకు పోటెత్తిన గులాబీదండు



జనసంద్రంగా మారిన సిద్దిపేట సభా ప్రాంగణం